నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
బుధవారం
21,మే,2025

## నేటి డిగ్రీ పరీక్షలో 18 మంది విద్యార్థులు డీబార్



**నల్లగొండ-నవభూమి :** మహాత్మాగాంధీ యూనివర్సిటీ నల్లగొండ ఉమ్మడి జిల్లా పరిధిలో కొనసాగుతున్న డిగ్రీ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన 18 మంది విద్యార్థులను అధికారులు డీబార్ చేశారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన ఆరో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6,140 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 5,737 మంది హాజరయ్యారు. 394 మంది గైరాజరయ్యారు. ఉదయం జరిగిన పరీక్షలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 మంది డీబార్ కాగా దేవరకొండ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, సూర్యాపేట రాకేవ్ బీఈడీ కళాశాలలో ముగ్గురు, తిరుమలగిరిలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో ఒకరు, దేవరకొండ భారతి డిగ్రీ కళాశాలలో ఒకరు, మిర్యాలగూడోలని హాసితి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఒకరు, నల్లగొండలోని డీవీఎం కళాశాలలో ఒకరు చొప్పున డీబార్ అయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఒకటో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలో 9 మంది డీబార్ అయ్యారు. ఈ పరీక్షలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 3,151 మంది హాజరయ్యారు. 391 మంది గైరాజరయ్యారు. నల్లగొండ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఒకరు, సూర్యాపేటలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఇద్దరు, సూర్యాపేట ఆర్‌కేఎల్‌కే కళాశాలలో ఒకరు, భువనగిరి లోని ఎస్ఎల్ఎన్ కళాశాలలో ఒకరు, భువనగిరి స్టాన్‌ఫర్డ్ ఉమెన్స్ కళాశాలలో ఒకరు, మిర్యాలగూడ హాసితా కళాశాలలో ఒకరు డీబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి వెల్లడించారు.

## నూతన తహసీల్దారుగా శ్రీనివాస్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 20:**భూదాన్ పోచంపల్లి మండల తాసిల్దార్ గా పి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. వలిగొండ మండల తాసిల్దార్ గా బదిలీపై భూదాన్ పోచంపల్లి రాగ ఇప్పటివరకు ఇన్చార్జి తాసిల్దారుగా డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు బాధ్యతను నిర్వహించారు. నూతన తాసిల్దార్ కి సిబ్బంది ఘన స్వాగతం తెలిపారు .ఈ సందర్భంగా నాయబ్ తహశీల్దార్ నాగేశ్వరరావు తో పాటు ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## సేవాభావమే కేవీటి స్పోర్ట్ క్లబ్ లక్ష్యం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 20 :**రానున్న రోజుల్లో కే వి టి స్పోర్ట్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయడం లక్ష్యంగా పనిచేస్తామని కేవిటి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం తెలిపారు.పురపాలక కేంద్రంలో మంగళవారం కేవైటీ స్పోర్ట్స్ క్లబ్ 36వ వార్షికోత్సవం కర్నాటి వెంకటేశం 58వ జయంతిని క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీలోని నిరుపేద మహిళలకు ఉచిత బియ్యాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా స్పోర్ట్స్ క్లబ్ స్థాపించడంతోపాటు నిరుపేదలకు విద్య వైద్యంతో పాటు క్రీడలు సేవా కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి రాష్ట్రంలోనే ఉత్తమ స్పోర్ట్స్ క్లబ్ అవార్డు పొందిన ఘనత కేవిటినేని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో పురపాలక కేంద్రంలో మహిళా ఆరోగ్య క్షణ కొరకుర ఉచిత వైద్య శిబిరం నిర్వహించడానికి సన్నాహాలు చేసావే అదే తెలిపారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ఆదర్శంగా ముందు ఉంటామని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో వీరితోపాటు క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏలే ఉమా శంకర్, సభ్యులు సీతా శ్రీనివాస్, గడ్డం దేవికి నందన్, వలం దాస్ మహేష్, కొంక సతీష్, మహేశ్వరం వెంకటేష్, తడక విష్ణు, మంగళపల్లి రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్)పరీక్షలో 11వ ర్యాంకు సాధించిన యువకుడు నిఖిల్



**మిర్యాలగూడ నవభూమి, మే 20:-** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) పరీక్షల నేడు ప్రకటించిన ఫలితాల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన చాడ నిఖిల్ రెడ్డి 11వ ర్యాంకు సాధించారు. మిర్యాలగూడ పట్టణం వాసవీ కాలనీలో నివసించే చాడ శ్రీనివాస్ రెడ్డి, సునందలు తనయుడు నిఖిల్. 9, 10తరగతులు మిర్యాలగూడలో అభ్యసించి 2012లో పదో తరగతిలో ఏపీలోని గూడవల్లి కేకేఆర్ గౌతం స్కూల్లో, 2014లో చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, 2018లో న్యూ డిల్లీ ఐఐటిలో చదివి 91 ర్యాంకు సాధించారు. కొన్నాళ్ళు సాఫ్ట వేర్ ఉద్యోగం చేసిన అప్పటి నుండి సివిల్స్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యాడు. ఇటీవల యుపిఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షలలో ఇండియన్ ఫారెస్టు సర్వీస్ 11వ ర్యాంకు సాధించాడు. నిఖిల్ తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. తండ్రి శ్రీనివాస్ రెడ్డి వేములపల్లి మండలం శెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు, అదేవిధంగా తల్లి సునంద మిర్యాలగూడ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా, అక్క నల్లగొండ ఆర్ అండ్ బి డివిజన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఐఎఫ్ఎస్ లో 11వ ర్యాంకు సాధించడం పట్ల ఆనందం, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పేదలకు కష్టాలలో భరోసాగా నిలుస్తున్న లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్

**మంగపేట, మే 20(నవ భూమి ):**మంగపేట మండల పరిసర ప్రాంత ప్రజలకు కష్టం వస్తే ఓ చుట్టంగా మేమున్నము అంటూ ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మనోధైర్యాన్ని కల్పిస్తూ అందరికీ అయిన వారిలా కష్టాలో ఉన్నవారి సహాయం చేయడం తమ బాధ్యత గా తెల్చి ఎన్నో వందల కుటుంబాలకు సహాయం అందిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ సేవలను ప్రజలు ప్రసంశిస్తున్నారు. శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ సేవలలో భాగంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన శానం అచ్చయ్య కుటుంబానికి సహాయంగా 50 కేజీల బియ్యం దశదిశ కర్మలకు మంగళవారం రోజున సహాయంగా అందించారు. తదుపరి ఇటీవల వడదెబ్బ వల్ల మరణించిన బుడుగుల.పిచ్చయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం దశదిశ కర్మలకు సహాయంగా అందించడం జరిగింది.



# మాదిగ అభివృద్ధియే మానవ మనుగడ



**జనగామ నవభూమి ప్రతినిధి మే 20 :**ఆదిలో ఆవిర్భవించిన మానవజాతికి కులం లేదన్న సంగతి కొందరికి తెలువకపోవచ్చు కాని భారత దేశంలో ప్రపంచంలో లేని అన్ని కులాలు ఈభరత గడ్డన పురుడు పోసు కున్నాయి.వేటికవే తమ మనుగడకు పాటు పడుతున్నాయి.మాదిగ కులం ఒక్కటే తన మనుగడ మతి మర్చిపోయి మంది కొఱకే తన శక్తి యుక్తులను మేధాశక్తిని ఉపయోగించి విజయాలు సాధించి పెట్టింది. ఇంకా పెడుతూనే ఉంది.అయినా ఏకులాన్ని కుంగదీయలేనంతగా ఇతర కులాలు మాదిగ జాతిని అమానుషంగా అవమానిస్తాయి.అంటే ఇతర కులాలు తమ అవసరమేరకు మాదిగలను ఉపయోగించుకుని అవసరం తీరాక కూరలో కరివేపాకునువిసిరేసిన చందంగా మాదిగలను ఉపయోగించికుని వివక్షత చూపినట్టు తెలియకుండానే కపట చెలిమి చూపుతూ చెప్పును తొక్కినట్టు తొక్కి పారేస్తున్నారు.మరీ నిర్థాక్షణంగామాదిగలను అంటరానితనం నెపంతో ఒంటరిగా చేసి సంఘంలో ఓడిస్తున్నాయి. ఈవివక్షతను మాదిగ కులం మౌనంగా భరిస్తుంది.మాదిగలు ఈవివక్షతను ఛేదించే మార్గాలను అన్వేషించి అనుసరించడంలో విఫలమౌతున్నారు.పైవిషయాన్ని నా బాల్యంలోనే గ్రహించి నేను పుట్టిన మాదిగ జాతి ప్రతినిధిని అసెంబ్లీకి పంపించాలని నా బాలపాదముకు గజ్జె కట్టాను.1977లోనే సాధారణ ఎన్నికల్లో పోటీ చేసిన మాదిగ బిడ్డదొరలకు వ్యతిరేకంగా గద్వాల్ నియోజక వర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థిగా నిలబడిన మాదిగ మొనగాడు ఆనందరావుకు మద్దుతుగా ఊరూరా బుఱ్ఱకథ చెప్పి గద్వాల్ తేరుమైదానంలో గఢీలదొరల ఆగడాలపై పాటలతో జనాలను చైతన్య పర్చిన ఘట్టం మాదిగ అభివృద్ధికి ప్రేరణ కలిగించే ఓమైలురాయి. ఇది నా మాదిగ అభివృద్ధికి నేను కదం తొక్కిన రాజకీయ చైతన్య పథం. ఆక్షేతన్యానికి ప్రతీక నాటి అభ్యర్థి తాండ్రపాడు నివాసి మాదిగ మేధావి గౌబీ ఆనందరావు సుపుత్రుడు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే నేటి ఏఐసిసి కార్యదర్శి గౌరవనీయులు సంపత్ కుమార్ ఇలా మేము చేసిన ప్రయత్నం ఆలస్యంగానైనా విజయవంతం అయింది.అంతే.కాదు. మాన్యశ్రీ కాన్షీరామ్ పిలుపు మేరకు తెలంగాణ ప్రాంతంలో బియస్పి అభ్యర్థిగా బోడుప్పల్ గ్రామ యంపిటిసిగా రాపోలు రాములు గెలుపొందడంలో చిలుక భాస్కర్ కలం గళం ఓటు కీలక పాత్ర వహించిన ఘటన ఒక చారిత్రికం.మందకృష్ణమాదిగ మహా పాదయాత్రలో ప్రత్యక్షంగా పాల్గొన్న చిలుక భాస్కర్ కలం గళం ఆట మాదిగ ఉద్యమ పాత్ర ప్రత్యేకం.వెట్టిగొట్టాలతో వెనుకబడిన తెలంగాణ మాదిగ వెట్టి బతుకులు పల్లె దొరల పశుల దొడ్లొల్లా పేడెత్తిన పేదింటి తల్లి కన్న బిడ్డలకు రాజ్యాంగం వలన విముక్తి కలిగి విద్య నేర్చుకునే అవకాశం అందరితో పాటు మాదిగలకుఅందింది.కానీ అంటరాని తనం వివక్షత రూపాంతరం చెంది విశ్వవిద్యాలయాలలో కూడా దిష్టి వేసి మాదిగ బిడ్డలు ఎంత చదివి పరీక్షలు రాసినా మార్కులు వేయడంలో అగ్రవర్ణ ఆచార్యులు అంటరాని కులాల పిల్లలకు కక్ష గట్టి ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించకుండా తగు జాగ్రత్త వహించి ఉద్యోగ అవకాశాలు రాకుండా పాపం ఒడిగట్టుకున్నారనేది జగమెరిగిన సత్యం. పట్టుపట్టి పల్లె నుండి పట్నం వచ్చిన మాదిగ పిల్లలు రెట్టింపు ఉత్సాహంతో రేయింబవళ్ళు చదివి ఉన్నత వర్గాలకు దీటుగా ప్రతిభతో ప్రొఫెసర్ స్థాయికి ఎదిగిన మొదటి తరం మాదిగ ప్రొఫెసర్ ముత్తయ్య గారికే దక్కవలిసిన పదవి గౌరవంఉస్మానియావిశ్వవిద్యాలయం పెదవి విరచిందని మాదిగ చిన్నాపెద్దలే కాదు అందరూ ముక్తకంఠం ఒప్పుకునే సత్యవాక్కు అలాగే సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ చర్మ కారుల ఉన్నతచదువరులు సోరసోర కుర్రకారు పోరగళ్ళు సాహిత్య సెగలను రాజేసి మాదిగ సాహిత్య సంగీత మంటలను మండించి మండే నెగడుపై చర్మకారుల అక్షర సాహిత్యాన్ని దండోరా సాహిత్యం శీర్షికతో నాగప్పసుందర్ రాజ్ ,రాజశేఖర్ సంపాదకత్వాన వెలువడిన గ్రంథం విశ్వవిద్యాలయాలనే కాదు యావత్ తెలుగు సాహిత్యాన్ని మాదిగ సాహిత్యం తన వైపు తిప్పుకుంది సత్యం ఈమహా కావ్య సూరత్వం సెంట్రల్ యూనివర్సిటీకి కొత్తగావచ్చిన మాదిగ విద్యార్థులు.దండోరా సాహిత్యం తెలుగు సాహిత్యం సంద్రంలో సాహిత్య సునామీ సృష్టి కారకుడు కణకణ మ్రోగే శబ్ద డప్పు ను తన ఇంటి పేరుగా పెట్టుకోని మాదిగ వేదన అశయసాధన కథలు కవిత్వాలు వ్రాసిన గుండె డప్పు కనకయ్య గారు. వీరు అంచెలంచెలుగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా ఎదిగినా తన మూలాలను మరువకుండా మరుగునబడి జనం వెలుగులో కనరాని మాదిగ మహా కవి పుంగవుల రచనలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలుగా తీసుకురావడంలో తన కృషి ఎనలేనిది.ఎవరూ కాదనలేనిది.ఇలా మాదిగలు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లైతే మాదిగలు తప్పక అభివృద్ధి సాధిస్తారు.మాదిగలు స్వశక్తిగా ఎదగడానికి నిస్వార్థంగా నిత్యం కృషి సలిఫితే మాదిగల అభివృద్ధి రాజకీయ అధికార సాధికారత సులభంగా సాధించవచ్చు.అని మాన్య శ్రీ కాన్షీరామ్ ఆచరణలో నిరూపణ చేసిన నిమ్నజాతుల ఘణచరిత్ర మనకండ్లముందే కనబడుతున్నాకనుగొనని కబోదులు మాదిగలని ఇతరకులాలు జాలి పడుతున్నారు. చులకనగా చూస్తున్నారు .ఇది తెలుసుకోనైనామాదిగలుమేల్కోవాలి.సమాచార ప్రచార ఆది సాధకులు మన మాదిగలు సంగీతానికి సాహిత్యానికి సాంకేతిక పర్యావరణపశుపోషణపరిసరాల పరిశుభ్రత ఆరోగ్యప్రదాతలు ,అన్నివిద్యలకు ఆదిమానవులే మాదిగలు అనడంలో అతి శయోక్తి లేదు. అందుకు చరిత్ర మూల వాసి మాదిగల ప్రతిభకు ప్రతీకలు.ఈచరిత్ర సమాజానికి తెలియచేసే మహా గ్రంథం తూరుపు వాడ అనే శీర్షికతో మాదిగల ఆధునిక ఇతిహాసం (డా చిలుక భాస్కర్) చదివితే మాదిగలలో గూడు కట్టుకున్న నూన్యతా భావం తొలిగిపోయి.నూతనుత్తేజం పుంజుకొని ప్రగతి సాధించ దానికి మాదిగలు పరుగులుతీస్తారు.మాదిగ ప్రతిభను అవహేళన చేసిన చోటనే "ప్రతి దానికి ముందునీవే మాదిగన్న ప్రతిభ లేదని పలికినోడు ఎవ్వడన్న"అంటూ గీతాన్ని వ్రాసి లెల్లే పాడుదాం అనే సాంస్కృతికోద్యమ వేదిక మీదుగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ బషీర్ బాగ్లో పాడి మాదిగవృత్తి నైపుణ్యత ఉత్పత్తి వస్తువులు ఈసమాజ ఎదుగుదలకు ఎలా దోహద పడ్డాయో క్లుప్తంగా పాటలో వివ రించడం జరిగింది. ఈపాట ద్వారా మాదిగ సాహిత్య సాంస్కృతిక వెండి తెర బుల్లి తెర వివిధ రంగాల అభివృద్ధిలో మాదిగ డప్పు కవిత్వం గేయం ఆట పాట కొత్త పుంతలు తొక్కింది ఆరంగాలఅభివృద్ధికి హితోధికంగా పాటుపాడింది.మానవ సమాజానికి ఎప్పుడైనా ఆదర్శంగా మాదిగ సమాజమే నిల్చింది. ఇప్పటికీ నిలబడుతుంది.ఆధునిక ఎల్రక్టానిక్ పరికరాలకు మూలం మాదిగలు మొదట సృష్టించిన పనిముట్లే ఆధారం. ఆధునిక కాలంలో రాసిన వాడిదే చరిత్ర. ప్రచారం చేసుకున్నోడిదే పవన.అందుకే మాదిగలను చైతన్య పర్చడానికి అభివృద్ధి సాధించడానికి చదువుకున్న మాదిగ మేధావులు చొరవ తీసుకుని మాదిగలను ముందుకు నడిపించాలి.మాదిగలు ఏదశలోనూ ఏ రంగంలోనూ ఎదుగక పోవడానికి మాదిగలే కారణం.వందశాతం హిందూ దేశమైన ఈభారత దేశంలో సింహ భాగం మాదిగ వృత్తి ఆచరించే మనుషులే అధికం.ఈసందర్భాన్ని ఉటంకిస్తూ "చల్లని తల్లిభారతి ఒడిలో మాదిగ లేనిపల్లెలేదురా" అంటూ ఒక సాహిత్య కళాకారుడిగా కలం గళం ఎత్తి మాదిగ బలం దేశాన గుర్తు చేయ గలిగాను.ఈబలం బలగం వివిధ మతాలకు వలస పోయి ఒంటరిగా విలపిస్తున్నారు.తమ మూలాలను తమ అవసరాలకు వదులుకున్నప్పటికి తమ జాతి ఎదుగు దలకు లౌక్యం ప్రదర్శించడంలో మాదిగలు విఫలం చెందుతున్నారు.దీనిపై మాదిగలు దృష్టి సారించాల్సుంది.ఎదిగిన మాదిగలు తోటి మాదిగల వైపు తొంగి చూడరు కానీ...ఎలమరెడ్డిదొరల దగ్గర వంగొంగి బానిసత్వ సేవలు భారిగానే చేసే పెద్ద మాదిగల పెద్దరికమే సగటు మాదిగ అభివృద్ధికి పెద్ద అడ్డంకి. అందుకని మాదిగలు కొన్ని కఠిన స్వీయ నియమాలు తమకు తామే నిర్ణ యించుకోవాలి నిజాయితీగా స్వీయ ఆచరణ అలవర్చుకోవాలి.అంతేగానీ...కన్నతల్లి కి అన్నం పెట్టనోడు పినతల్లికి పిండం పెడతానంటే గుడ్డిగా నమ్మి అనుచరులుగా ఎవరి వెంటబడితే వారి వెంట ఎగేసుకొని వెళ్ళడం చేయరాదు.సొంత ఎజెండాతో వచ్చే వాడికి వంతపాడొద్దు.మనకు ఉపయోగం లేకపోయినా కులానికి ఉపయోగం ఉండేలా మన కార్యక్రమాలు ఉండాలి భయం, అమ్ముడు బోయే తత్వం విడనాడాలి. చెప్పిన చాడీల మాటలు విని చెలిమిని వీడరాదు.బీతి ప్రీతి అవినీతి చంచలత్వం,వివక్షత లేని దృఢం నాయకత్వానికి పట్టం కట్టాలి.మాదిగలు అభివృద్ధి సాధించాలంటే మాదిగ జాతిలో ఎదిగిన మాదిగలు ఎదగని మాదిగలు ఐక్య మత్యం సాధించడానికి ఒకరినొకరు అర్థం చేసుకోని ఒద్దికగా ఒడుపుగా ఒక్కటిగా ఉంటే చాలు. ఊరు మాదిగల వెనుక నడుస్తుంది.ఏకులముఅభివృద్ధిచెందాలన్నామాదిగల మద్దతు లేకుండా ఈభూమ్మీద బతికి బట్ట కట్టిన కులం ఉందా అంటే లేదు. మరీ మాదిగలు ఈవిషయం అవగాహన చేసుకుంటే మాదిగల అభివృద్ధి అతి సులువని అందరూ గ్రహిస్తారు.మాదిగల విద్య ఉద్యోగ సాహిత్య సాంస్కృతిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి మాదిగ మేధావులు సహకరించినట్టగా నటించడమానెయ్యాలి. నిస్వార్థంగా మాదిగ అభివృద్ధికి సహకరించడంలో జీవించడం అలవర్చుకోవాలి. నీకునీవుగావృద్ధిసాధిస్తూ తోటి మాదిగలకు అవకాశం వచ్చినప్పుడు అడుగకుండానే తమతోడ్పాటుఅందించడం అందరికి అబ్బేలా ఆలోచించి ఆచరిస్తే మాదిగ అభివృద్ధి అన్ని కులాల కంటే అతి తక్కువ కాలంలో అన్నకున్నంత అధిక అభివృద్ధి సాధించవచ్చు.ఈసంగతిని గ్రహించాను గనుకనే నా ఆట పాట రచన బోధన ఓటు నా మాదిగ జాతి అభివృద్ధికే గత నాలుగు దశాబ్దాలుగా ఉపయోగిస్తున్నాను.చెప్పడం కాదుచేస్తున్నాను అందుకే నేను నాపాటలో ఏదిరాసుకున్నానోఅదే పాటిస్తూ జీవిస్తున్నాను. మాదిగ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నాను. ఈ విషయం నన్నెతిన మాదిగలకు అవగతమే అనుమానం లేదు "నీతిగా ఎవరు మద్దతిచ్చిన నీతో కలుపు కోని ముందు నడువు నేత ఎవరని వెతుకు లాడకు నీజాతి కొఱకే ఊతమివ్వు""మాదిగ అభివృద్ధియే మానవఅభివృద్ధి" అని నేను నమ్మాను.

**డా చిలుక భాస్కర్ ప్రముఖ కవి, ప్రజా వాగ్గేయకారుడు 9618557547.**

### రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు,

## ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలి

◆ గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ నర్సరీ, సెగ్రేగేషన్ షెడ్ల పరిశీలన ◆ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 20 :**రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇళ్లు ఉపాధిహామీ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో ఎంపిడిఓ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి,రాజీవ్ యువ వికాసం ,ఇందిరమ్మ ఇళు ,, ఉపాధి హామీ పనులపై వివరాలను అడిగి తెలుసుకొని, సమీక్షించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈసంద ర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సర్వే పూర్తి చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లోఎటువంటిపొరపాట్లకుతావులేకుండా సక్రమంగా నమోదు చేయాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేసేందుకు గాను నిశితంగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద పశువుల కొట్టం, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.అనంతరం స్థానిక మండలంలోని నారబోయిన గూడెం గ్రామ పంచాయతీని సందర్శించి, వివిధరికార్డులను తనిఖీ చేశారు. అలాగే నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లను సందర్శించి, పరిశీలించారు.ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, నర్సరీలోని మొక్కలపెంపకం,వాటిసంరక్షణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. నర్సరీలో ప్రైమరీ బెడ్లను ఏర్పాటుచేసి వంద శాతం మొక్కలు బతికేలా చూడాలన్నారు.ఈపరిశీలన, సమావేశంలో డీపీఓ స్వరూప, డీఆర్డీఓ వసంత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మాధవీ లత, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమఅధికారి విక్రమ్,ఎంపిడిఓ రాములు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడదాం

◆ శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఏపీ రాజయ్య



**జనగామ నవభూమి ప్రతినిధి మే 20 :**హిందూ ధర్మపరిరక్షణకు పాటుపడదామని శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపకఅధ్యక్షులు,ఏపి రాజయ్య అన్నారు.బచ్చన్నపేట మండల కేంద్రం ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు కొత్తపెల్లి రాజయ్య స్వగృహంలో మంగళవారం హనుమాన్ స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ సీఐ ఏపీ రాజయ్య హాజరయ్యారు100మందికి పైగా హనుమాన్ స్వాములు హాజరవగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ మానవుడు భక్తి భావంతో ఆధ్యాత్మిక చింతనలో గడ పాలని పిలుపు నిచ్చారు. హనుమాన్ దీక్షా సమయంలో ప్రస్తుత దైనందన జీవితంలో భక్తుల సౌకర్యార్థం11, 21, 41 రోజులపాటు దీక్షను వేసుకునేలా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు.హనుమాన్ దీక్ష మాల ధారణ ధరించి స్వామి సేవలో తరిస్తూనే మనజీవితంలోచెడుఅలవాటును వదిలేసినప్పుడే ఈమండల దీక్షకు సార్థకత ఉంటుందన్నారు.మన ధర్మాన్ని,సంస్కృతిని కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.జూదం, తాగుడు ఇలాంటి చెడుఅలవాట్లను దరిచేరనీయ వద్దని సూచించారు.హిందూ ధర్మము గొప్ప దనాన్ని నలుగు దిక్కుల చాటడంలో హనుమాన్ స్వాములు ముందు వరుసలో ఉండాలని తెలిపారు.ఈకార్యక్రమంలో భక్తులు,గురుస్వాములు,స్వాములు చింతల బాలయ్య,గుంటిపల్లి శ్రీనివాస్, గుంటిపల్లి మల్లికార్జున్,దొంతుల చంద్రమౌళి, నాగేందర్, రాజు,మల్లేష్,కరుణాకర్, మల్లేశం, రంగరాజు నవీన్లతో పాటు తదితరులుపాల్గొన్నారు.

## విత్తన, పురుగుమందుల వ్యాపారులు చట్టాలకు లోబడి కొనసాగించాలి

### ఏటూరునాగారం ఏడిఏ అవినాశ్ వర్మ



**మంగపేట, మే 20(నవ భూమి):** మంగపేట మండలంలోని రైతు వేదిక నందు మండలంలోని సమస్త ఎరువులు విత్తనాలు పురుగుమందుల డీలర్లకు వానాకాలం సీజన్ కు సన్నాహక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు జాలిగపు అవినాశ్ వర్మ ఏటూరునాగారం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు .ఇందులో భాగంగా ఏడిఏ అవినాశ్ వర్మ మాట్లాడుతూ డీలర్లు విధిగా ఎరువులు, విత్తన మరియు పురుగుమందుల చట్టాలకు లోబడి వ్యాపారాలు కొనసాగించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు విధిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చేరాలు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

## 31లోగా జల్ శక్తి అభియాన్ పోర్టల్లో వివరాలను నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 20 :**ఈనెల 31లోగా జల్ శక్తి అభియాన్ ఫోర్టల్లో వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులనుఆదేశించారు.మంగళవారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపుకలెక్టం (స్థానికసంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి జల్ శక్తి అభియాన్పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, వ్యవసాయ, ఉద్యాన, ఆర్‌డబ్ల్యూఎస్, భూగర్భ జలశాఖ, తదితర సంబంధిత శాఖల సమన్వయంతో జలసంరక్షణ వర్షపు నీటిపెంపుదలకు ఊటచెరువులుకందకాలు, చెక్ డ్యామ్ పనుల్లోభాగంగాచిన్న,సన్నకారు రైతులపొలంలోపంటకుంటలు,ఊటకుంటల తవ్వకం,నదీపరీవాహక ప్రాంతాల్లో చెక్‌డ్యాం నిర్మాణం,రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, సాంప్రదాయ నీటి వనరులు, చెరువుల పున రుద్ధరణలో చెరువుల పూడిక తీయడం, కాలువల పూడిక తీయడం బోర్ వెల్స్, రింగ్ ట్రెంచ్ లు, రిచార్జ్ పిట్ ల నిర్మాణ పనులపై పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా జల్ శక్తి అభియాన్ పోర్టల్లో సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు.అలాగేఆయాపనులచిత్రాలను కూడా స్పష్టంగా ఈనెల31లోగా నమోదు చేయాలని ఆదేశించారు.ఈసమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురి షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఓ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీఈఓ భోజన్న,మునిసిపల్ కమిషనర్వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, ఏడీఏలు, తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
బుధవారం
21,మే,2025



# ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వీరయ్యకు సతీ వియోగం

**కొత్తగూడెం మే 20 నవభూమి ప్రతినిధి:** ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ సతీమణి పాల్వంచలో మంగళవారం మృతి చెందారు. ఆమె అంత్య క్రియలు సుజాతనగర్ లో నిర్వహించారు. ఆమె అంతిమ యాత్రలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేంద్ర రావు పాల్గొని పాడేమోశారు. తనకు అత్యంత ఆప్తులు సుజాతనగర్ మండల మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి త్రివేణి ఆకస్మిక మృతి కి సంతాపం తెలిపారు. రాఘవ కూడా కన్నీటి పర్యంతం అయ్యారు. వనమా రాఘవ వెంట మాజీ మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ భాష, కొత్వాల సత్యం ముత్యాల రమణమూర్తి చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, కొత్త మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, లక్ష్మీదేవిపల్లి మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు,బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తులసి రెడ్డి సుజాతర్ మండల కార్యదర్శి సత్యనారాయణ వినోద్,ఏనుగుల శ్రీను , గౌస్ సురేందర్ తమ్మిశెట్టి అశోక్, ఎండి మజీద్, రెడ్డి బ్రదర్స్, పోకల నాగేష్, రమేష్, కొయ్యడ శీను, పెయింటర్ రాజేష్, కరాటి శ్రీనివాస్ యాదవ్, రాజేందర్, హుస్సేన్,సురేందర్, సయ్యద్ హైమత్, బొందుగుల శ్రీధర్, నారకట్ల శేఖర్,పాల్వంచ మండల పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం తుంపూరి ప్రసాద్,ఆవునూరి చంద్రయ్య సుజాతనగర్ మండల మహిళా నాయకురాలు కనుకుంట్ల నిర్మల గడ్డం వెంకటేశ్వర్లు, ఎగ్బాల్ పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





**జనగామ నవభూమి ప్రతినిధి మే 20 :**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.మంగళవారం, జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న రెండో విడత జిల్లా స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై,ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సమాజ స్థాపనలోవిద్యార్థులను ఉన్నతమైన,ఆదర్శవంతమైన విద్యార్థులుగాసిద్ధం చేయాలనిసూచించారు. అందుకు అనుగుణంగా సామర్థ్యాల పెంపునకు నిర్వహిస్తోన్న ఈశిక్షణా కార్య క్రమాన్ని ప్రతిఒక్క ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, తాము నేర్చుకుంటూ విద్యా బోధన చేసినప్పుడే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చన్నారు.ఈశిక్షణ కార్యక్రమాలు నూతన విషయాలనుతెలియ జేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తోన్న అంశాలను ఆకలింపు చేసుకొని, విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనే లక్ష్యంగా పని చేయాలన్నారు.వేల ఏళ్లుగా ఉన్న అసమానతలనువిద్యద్వారానేతగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, ఏఎంఓ శ్రీనివాస్, ఏసీజీఈ రవి కుమార్, జీసీడీఓ గౌసియా బేగం కోర్సు ఇంఛార్జులు మల్లి ఖార్జున్, యాదగిరి, ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు హేమాచల క్షేత్రం హుండీల లెక్కింపు పూర్తి!

**15 హుండీల ద్వారా సమకూరిన రూ10,26,410లు!!**



**మంగపేట,మే 20 (నవభూమి ):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని అతి ప్రాచీన,పురాతన,చారిత్రక నేపథ్యం కలిగిన మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంకు చెందిన 15 హుండీల లెక్కింపు మణుగూరు, కొత్తగూడెం సేవా బృందం వారిచే మంగళవారం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకుల నుండి యు.శేఖర్ ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రవణపు సత్యనారాయణ ఆద్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన 15 హుండీల లెక్కింపు ద్వారా మొత్తం రూ,10,26,410 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈ.ఓ సత్యనారాయణ తెలిపారు. దేవస్థానం ఆలయ ప్రాంగణంలో అధికారులు, అర్చకులు,సిబ్బంది, మణుగూరు సేవ సమితి, బృందం,పాత్రికేయుల సమక్షంలో గర్భగుడి వద్ద ఉన్న ఆరు,పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న రెండు హుండీలు, దైత అమ్మ వారి వద్ద ఉన్న ఒక హుండీ,వేణుగోపాలస్వామి వద్ద ఉన్న ఒక హుండీ,చింతామణి వద్ద ఉన్న ఒకటి,ద్వాజస్థంభం వద్ద ఉన్న రెండు హుండీలు, రమ సత్యనారాయణ స్వామి వద్ద ఒకటి, చింతామణి వద్ద ఉన్న ఒక హుండీ,మొత్తం ఎనిమిది చోట్ల ఉన్న 15 హుండీల లెక్కింపు పూర్తిస్థాయిలో జరుపగా,ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు.హుండీలో వచ్చిన బంగారం, మిశ్రమ వెండినితిరిగి మరల అందరి సమక్షంలో హుండీలో వేశారు.కాగా మార్చి 27 వతేదీ 2025 నుంచి మే 19 వతేదీ 2025 వరకు 57 రోజుల తర్వాత సదరు హుండీల లెక్కింపు జరిపినట్లు ఈ.ఓపేర్కొన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ చేసిన జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం

**మిర్యాలగూడ నవభూమి మే 20:-**జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదినం సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం పట్టణ అధ్యక్షుడు ఇండ్ల గణేష్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ ఎప్పుడు నలుగురికి మంచి చేయాలి, సహాయం చేయాలి అన్నం పెట్టాలని ఎప్పుడు చెప్తుండేవారని ఆయనను ఆదర్శంగా తీసుకొని కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లాకా రాజశేఖర్, మురళి యాదవ్, సురేష్, సమ్మెట ఉపేందర్, శివశంకర్, మహేందర్, బాలాజీ, రాము, ముజీబ్, సతీష్, మాధవ్, నవీన్, సాయి, హేమంత్ పాల్గొన్నారు.



# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

◆ ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి ◆ రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు





**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 20:** జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓలకు సూచించారు. జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ డిస్పెన్సరీనీ ఆసుపత్రి స్థాయికి పెంచాలని

# కార్మిక సంఘాల ధర్నా

◆ వైద్యాధికారి నాగేందర్‌కు వినతిపత్రం అందజేసిన కార్మిక సంఘాలు







**మిర్యాలగూడ నవభూమి మే 20:-** మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీనీ ఆసుపత్రి స్థాయికి పెంచాలని, భవనం నిర్మించాలని కోరుతూ బిఆర్ఎస్వి కార్మిక సంఘాలు మంగళవారం డిస్పెన్సరీ ముందు ధర్నా చేసి వైద్యాధికారి డాక్టర్ నాగేందర్ చీదల్లకు వినతిపత్రం సమర్పించారు.మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ అక్టోబర్ 23, 2013 న స్థాపించబడినది ఆనాడు కేవలం 5000 కార్డులతో మొదలై పరిసరాల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు రైస్ ఇండస్ట్రీస్, ఇతర ఇండస్ట్రియల్, షాపింగ్ మాల్స్ దినదిన అభివృద్ధి చెంది మిర్యాలగూడలో నేడు ఈఎస్ఐ కార్డ్ హోల్డర్ కార్మికుల సంఖ్య 50వేల వరకు చేశాయన్నారు. మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఆధీనంలో ఉండటంతో ఈఎస్ఐ అవసరమైన మెడిసిన్స్ జాయింట్ డైరెక్టర్ ఆదేశాలతో అందించబడుతున్నాయన్నారు. గత సంవత్సర కాలం నుంచి ప్యానల్ హాస్పిటల్స్ కి రెన్యువల్ చేయక పానెల్ హాస్పిటల్ అందుబాటులోకి రావటం లేదన్నారు. దీంతో హాలియా, సూర్యాపేట, దామరచర్ల లో ఉన్న ప్యానల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పనిచేసే కార్మికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చిన్నచిన్న వైద్య అవసరాలకు కూడా సూర్యాపేట, హాలియా, సాగర్, దేవరకొండ సుదూర ప్రాంతాల నుంచి మిర్యాలగూడ డిస్పెన్సరీకి వచ్చి చికిత్స చేయించుకుని మందులు తీసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. మరి ఈఎస్ఐ డిస్పెన్సరీలో గత 8 నెలల నుండి కనీస గ్యాస్, బిపి, షుగర్ మందులు కూడా అందుబాటులో లేక చాలామంది కార్మికులు అందుబాటులో లేని మందులను బయట డబ్బులు పెట్టి కొనుక్కునే పరిస్థితి ఏర్పడి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఐపీ హాస్పిటల్లో వారు ఎమర్జెన్సీ సమయంలో వెళితే వారు చిన్నచిన్న సర్జరీలకు కూడా టెస్టుల పేరుతో అవసరమైన సర్జరీలకు వేల రూపాయలు ఫీజులు దండుకుంటున్నారు. ఇలా కార్మికుడు అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి ఈఎస్ఐ సదుపాయాలున్న ఐపీ, ఓపీ హాస్పిటల్లకు వెళ్తే అక్కడ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల కార్మికులు మానసికంగా ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.50 వేల ఈఎస్ఐ కార్డులున్న మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరిని దయాగ్నస్టిస్ సెంటర్ గా మార్చాలన్నారు. సుదూర ప్రాంతాల వారికి ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మంచి హాస్పిటల్లను ఈఎస్ఐ పానెల్ హాస్పిటల్ లుగా అవకాశం కల్పించాలన్నారు. ఈఎస్ఐ ఐపి హాస్పిటల్లలో ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పిస్తున్న క్యాష్ లెస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పట్టెం శ్రీనివాస్, సెక్రటరీ అహ్మద్ పాషా, హెచ్ఆర్పిడబ్లుఎఓ జిల్లా ఉపాధ్యక్షులు నజీర్, దశరథ, లక్ష్మీనారాయణ, మహమూద్, సుధాకర్, భూపతిరావు, వెంకట్రావు, నాగరాజు, లక్ష్మణ్, రైస్ మిల్ డ్రైవర్స్, వర్కర్స్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

◆ భక్తుల సందడితో రద్దీగా ఏర్పడిన ఆలయాలు ◆ దేశ నలుమూలల నుండి వస్తున్న భక్తులు, ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు



**కాటారం,మే 20 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు ఆరవరోజు మంగళవారం రోజున భక్తులు అధిక మొత్తంలో పుష్కర స్నానం చేసి,స్వామి వారిని దర్శించు కున్నారు.సరస్వతి పుష్కరాలకు ఆరవ రోజు మంగళవారం రోజున ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు.దేశం లోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు కాళేశ్వర క్షేత్రానికి చేరుకున్నారు.ట్రాఫిక్ జామ్ కాకుండా ఎలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ల ఆదేశాల మేరకు అధికారులు ట్రాఫిక్ జామ్ కాకుండా పగడ్బంధిగా ఏర్పాట్లు చేశారు.దీంతో ట్రాఫిక్ సమస్యలు లేకుండా వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం జరుగకుండా సాఫీగా రాకపోకలు జరుగుతున్నాయి.ప్రాణహిత, గోదావరి నదుల అంతర్వాహినిగా ఏర్పడ్డ సరస్వతి నది తీరాన భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.పవిత్ర స్నానాలు అనంతరం నది తీరాన ఇసుకతో శివ లింగాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని దర్శించుకుని,ఆది ముక్తేశ్వర స్వామి, శుభానందదేవి అమ్మవారిని,శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని,సరస్వతి మాత ను దర్శించు కున్నారు.ఆధ్యాత్మికతతో ఉట్టి పడుతున్న సరస్వతి పుష్కర ఘాట్ భక్తులతో కిక్కిరిసి పోయింది.భక్తుల రద్దీ ఎక్కువగా కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,పలు శాఖల అధికారులు భక్తులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ,ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరుగకుండా,ఇబ్బందులు లేకుండా పగడ్బంధీ ఏర్పాట్లు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా అధిక సంఖ్యలో భక్తులు సరస్వతి పుష్కరాలకు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనాలు వేస్తూ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.త్రివేణి సంగమంలో భక్తులు నది లోపలికి వెళ్లకుండా ఉండేందుకు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. గజ ఈతగాండ్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పగడ్బంది చర్యలు చేపట్టారు.ఆరవ రోజు మంగళవారం రోజున తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,ఛత్తీస్ ఘడ్,మధ్యప్రదేశ్,ఒడిషా, కర్నాటక,తమిళనాడు నుండి అధిక సంఖ్యలో భక్తులు కాళేశ్వరం చేరుకుని పుష్కర పుణ్య స్నానాలు ఆచరించారు.

# గరిష్ట చిల్లర ధర (ఎంఆర్పీ)కే విత్తనాలు, ఎరువులను విక్రయించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 20:** గరిష్ఠ గరిష్ఠ చిల్లర ధర ఎమ్మార్పీ విత్తనాలు ఎరువులను విక్రయించాలని అధిక ధరలుఅమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఫెర్టిలైజర్ షాపుల యజమానులను హెచ్చరించారు.మంగళవారం, జిల్లాలోని ఘనపూర్ స్టేషన్ నియోజకవర్గంలోని ఆగ్రోస్‌రైతు సేవా కేంద్రం అలాగే తిరుమల ఫెర్టిలైజర్స్ దుకాణాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలిసి కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీచేపట్టారు. ఈసందర్భంగా విత్తనాలు ఎరువులక్రయ విక్రయాలు,రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజూవారీ విక్రయాల గురించి ఆరాతీశారు.రైతులకు కొనుగోళ్ల బిల్లులను ఖచ్చితంగా అందించాలన్నారు. అన్నిరికార్డులనుఎప్పటి కప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా వివిధకం పెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు గరిష్ట చిల్లరధర ఎమ్మార్పీకినాణ్యమైనవిత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. స్టాక్ నిల్వలను పరిశీలించి, యూరియా బస్తాలు, జీలుగు విత్తనాలు,ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాక్ నిల్వలకు సంబంధించి ధరల పట్టిక వివ రాలను బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించా లన్నారు.ఈతనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏఓ చంద్రన్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ 3 వ వార్షికోత్సవ వేడుకలు





**మహబూబాబాద్ టౌన్, మే 20, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న భరోసా సెంటర్ ఏర్పాటై మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ప్రాంగణంలో కేక్ కట్ చేస్తూ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, భరోసా సెంటర్‌కు వచ్చే బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.మూడవ వార్షికోత్సవ సందర్భంగా నలుగురు బాధితులకు తక్షణ సహాయంగా రూ.30,000 ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. గత మూడేళ్లుగా బాధితులకు అందించిన సేవలను గుర్తిస్తూ భరోసా సెంటర్ ఎస్ఐ, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీ తిరుపతి రావు, ఎస్బి సీఐ శ్రీ చంద్రమౌళి, టౌన్ సీఐ శ్రీ దేవేందర్, రూరల్ సీఐ శ్రీ సర్వయ్య, రూరల్ ఎస్ఐ దీపికా, భరోసా సెంటర్ ఎస్ఐ ఝాన్సీ, షీ టీమ్ ఎస్ఐ సునంద, డీడబ్ల్యూఓ ధనమ్మ, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, భరోసా సిబ్బంది జ్యోష్ణ, సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనిక, సఖి, షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ పథకంతో యువత ఉపాధి సాధించాలి : జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ టౌన్ మే 20, నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (డిఐపిసి) సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ టీ-ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలో షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ) 54 మందికి రూ. 1.75 కోట్లు, షెడ్యూల్డ్ కాస్ట్ (ఎస్సీ) 4 మందికి రూ. 14.65 లక్షలు, మొత్తం రూ. 1.89 కోట్ల నిధులను 58 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సబ్సిడీ రాయితీగా మంజూరు చేసినట్లు తెలిపారు.తెలంగాణ ఐ-పాస్ ద్వారా 28 యూనిట్లకు రూ. 30.7 కోట్ల పెట్టుబడితో అనుమతులు మంజూరైనట్లు, కేసముద్రం, మహబూబాబాద్ మండలాల్లో రైస్ మిల్స్ స్థాపనకు ప్రతిపాదనలు వచ్చాయని వెల్లడించారు.పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీలలో ఉపాధి కల్పించేందుకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈటీ) పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం అమలుకు జిల్లా స్థాయి కమిటీని నియమించినట్లు చెప్పారు. డీఈటీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్‌లో నమోదు చేయాలని, ఈ పథకం ద్వారా ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఎస్. శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరామ్, ఎస్సీ ఈడీ శ్రీనివాస్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ అధికారి వెంకటరమణ, ఐటీఐ ప్రిన్సిపల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన ఎంపీ,ఎమ్మెల్యే, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్

**కల్వకుర్తి,మే 20,:నవభూమిన్యూస్ -** కల్వకుర్తి మండలంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ (పద్మశాలి భవనం) లో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద పేద ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు 150 పంపిణీ నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిచేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ముస్లిం మహిళాలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సభను ఉద్దేశించి ..పేద ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయడం ఎంతో సంతోషించదగిన విషయమని ఇవే కాకుండా ఇంకా వీలైనంత తొందరలోనే మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం మహిళలకు చేసింది ఏమీ లేదని కానీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్,బ్యాంగి ఆనంద్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పుష్కరాలలో వడ దెబ్బతో పారిశుధ్య కార్మికుడి మృతి

**నిరుపేద కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా, ఒకరికి ఉద్యోగం కల్పించాలి**

**ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ డిమాండ్**





**కాటారం,మే 20 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలలో పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన మంతెన శ్రీనివాస్ తేది. 20/05/2025 మంగళవారం రోజున వడదెబ్బ తగిలి చనిపోవడం జరిగింది.ఇట్టి మృత దేహాన్ని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధర్మ సమాజ్ పార్టీ అండగా ఉంటుంది అని ధైర్యాన్ని ఇచ్చాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 35 కోట్లు పుష్కరాల అభివృద్ధి పనుల కు కేటాయించింది కానీ,అందులో ఒక కార్మికుడు చనిపోతే ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.ఆ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియ ప్రకటించాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.లేకుంటే ధర్మ సమాజ్ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపాడు.నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆదుకుని అండగా నిలవాలని స్థానికులు,గ్రామస్తులు కోరుతున్నారు.

# నాణ్యత పరిశీలనకు విత్తనాభివృద్ధి సంస్థ శాంపిల్స్ సేకరించిన వ్యవసాయాధికారులు





**మిర్యాలగూడ నవభూమి, మే 20:-** మిర్యాలగూడ పట్టణం నందిపాడు గ్రామంలోని తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థలో శుద్ధి చేసిన విత్తనాల శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపినట్టు మండల వ్యవసాయ అధికారి డి.సైదానాయక్ తెలిపారు. శుద్ధి చేసిన వరి విత్తనాల నాణ్యత, మొలకెత్తే విధంగా ఉన్నాయా లేవా అని పరీక్షించి రైతులకు విక్రయిస్తారని ఆయన తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలంలోని మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పచ్చి రొట్టె ఎరువులు పచ్చి రొట్టె విత్తనాలు( గ్రీన్ మ్యాన్యూర్)అయినా జీలుగలు, జనుము, పిల్లి పెసర విత్తనాలు సబ్సిడీ మీద రైతులకు అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు తీసుకొని తొలకరి వర్షాలు పడ్డప్పుడు చల్లుకొని పూత దశలో లేదా 45 రోజుల్లో కలియ దున్ని వరి పంట వేసుకోవాల్సిందిగా రైతులను సూచించారు. దీనివల్ల భూసారం పెరిగి దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. జీలుగులు 30 కేజీల బ్యాగు రూ.2137.5లు, జనుము 40 కేజీల బ్యాగు, రూ.2,510లు, పిల్లి పెసర 20 కేజీల బ్యాగు రూ.2,055లు అని తెలిపారు. సంస్థ సిబ్బంది జానీబాబ ఉన్నారు.

# ఘనంగా సామూహిక శ్రీఅనగాష్టమి వ్రతాలు

**మిర్యాలగూడ నవభూమి మే 20:-** మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో మంగళవారం సామూహిక అనగాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున దత్తాత్రేయ అభిషేకంలో అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అనగాష్ట వ్రతంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, విక్రం, వాసు, రవి, అంజిబాబు, పద్మ, సీత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



# కేంద్ర సర్కార్ తెచ్చిన 4 లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

◆ కనీస వేతనం రూ 26,000/లుగా నిర్ణయించాలి ◆ సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న డిమాండ్

**జనగామ నవభూమి ప్రతినిధి మే 20 :**నరేంద్ర మోడీ కేంద్ర సర్కార్ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లాకార్యదర్శి సుంచు విజేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమానికి. ముఖ్యతిదిగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న పాల్గొని మాట్లాడారు.కార్మికోద్యమం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నదని పాలకవర్గం మరింత దూకుడుతో, దారుణంగా వ్యవహా రిస్తున్నదన్నారు.సంఘటిత ఐక్య కార్య క్రమాల్లో పాల్గొనడానికి కార్మిక వర్గానికి ఉన్న ప్రజాస్వామ్య హక్కులను క్రమంగా మోదీ సర్కారు తొలగిస్తున్నదని విమర్శించారు. కార్మిక వర్గాన్ని నిరాయుధులుగా, నిస్సహాయులుగా చేయటమే బిజెపి ప్రభుత్వం యొక్క ముఖ్యలక్ష్యంగా పని చేస్తూందన్నారు.29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక కోడ్లను తీసుకువచ్చి%శీ%దన్నారు వాటిని అమలు చేసే ప్రయత్నం ముమ్మరంచేస్తోందని,కార్మికులను బానిసలుగా మార్చే విధంగా ప్రయత్నం చేస్తుందన్నారు.ఈప్రక్రియలో 2019 ఒక భాగం.2020 పార్లమెంట్ సమావేశాల్లో కార్మిక కోడ్లు ఆమోదం పొందినప్పటికీ, అన్ని తరగతుల ఉద్యోగులు, కార్మికవర్గం నుండి జాతీయస్థాయిలో ఎదురైన ప్రతిఘటన కారణంగా 2025 వరకు వాటిని నోటిపై చేసి అమలు చేయలేకపోయిందన్నారు..కానీ అతితక్కువ మెజారిటీతో మూడవ సారి అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వం, ఏఏ విధంగానైనా లేబర్ కోడ్ లను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సహజ ప్రజా వనరులను పెట్టుబడిదారులు దోచుకోవటానికి, వారి లాభాలను గరిష్ఠంగా




పెంచుకోవటం కోసం కార్మికులను తీవ్ర దోపిడీకి గురి చేస్తుందన్నారు. ఇది కార్మిక చట్టాలతో సహా అన్నిచట్టాలను ఉల్లంఘించ దానికి కార్పొరేట్లకు లైసెన్స్ ఇవ్వటం తప్ప మరొకటి కాదన్నారు..శ్రమ్ సమాధాన్ శ్రమ సువిధ పోర్టల్లు ఫిర్యాదు ఆధారిత తనిఖీని ఆచరణలో తొలగించాయని.నేటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జూలై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొంటుందని ప్రభుత్వాన్నిహెచ్చరించారు జిల్లాలో పని చేస్తున్న ఆశా వర్కర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఏఎన్సీ టార్గెట్ పెట్టి, సబ్ సెంటర్లపై ఉదయం నుండి సాయంత్ర విధులు చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ సూపరిండెంట్కు అందజేశారు. ఈకార్యక్రమలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముదాం రాజమణి జిల్లా కోశాధికారి పసులాది శోభ స్వప్న మంజుల కవిత అనిత కల్పన మమత సిఐటియు జిల్లా నాయకులు గంగరబోయిన మల్లేష్ రాజ్ శివరాత్రి రాజు ఎండి మునీర్ చీర శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మట్టి తవ్వకాలపై మానవ హక్కుల కమిషన్‌కు పిర్యాదు

◆ అక్రమంగా చెరువులలో తవ్వకాలు జరిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

◆ బడివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్



**కాటారం,మే 20 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని పలు గ్రామాల లోని చెరువులలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని జేసిబి లతో రాత్రికి రాత్రే తరలించుతున్నారని,ఎన్ని సార్లు అధికార్లకు పిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని మంగళవారం రోజున మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు చేసినట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ తెలిపాడు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా చెరువుల పరిరక్షణ కోసం కాటారం సబ్ డివిజన్ కేంద్రంగా అధికారులకు వినతి పత్రాలు ఎన్ని సార్లు అందజేసిన ఇప్పటివరకు ఏమాత్రం చర్యలు లేవని కనీసం ఎంక్వయిరీ చేసిన పాపాన పోలేదని అధికారులు ప్రభుత్వాస్తిని కొల్లగొడు తుంటే నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తూ పూర్తి స్థాయి నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నారని అన్నాడు. ఇది స్పష్టంగా ప్రజలకు అర్థమవుతుందని ఎమ్మార్వో కనీసం విచారణ వైపు మొగ్గు చూపి నట్టుగా కూడా అనిపించడం లేదని అక్రమణ దారుల తోనే కుమ్మక్కయ్యారని అందుకే ఈరోజు వరకు చర్యలు తీసుకోలేదని,ఇప్పటి వరకు చెరువులను సందర్శించి కనీసం సమాచారాన్ని సేకరించడం కోసం విచారణ కూడా చేయక పోవడం నిజంగా ప్రజలన్నా ప్రభుత్వ ఆస్తులు అన్న ఎంత చిత్తశుద్ధి లేదన్న విషయం స్పష్టంగా అర్థమైందని అన్నాడు. అందుకోసమే అధికారుల కు వినతి పత్రాలు ఇచ్చిన ఉపయోగకరంగా ఉన్నట్లుగా అనిపించడం లేదని తక్షణమే సంబంధిత అధికారుల పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసినట్లు తెలిపాడు.కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో కాటారం మండల పరిధిలోని వివిధ చెరువులను రాత్రికి రాత్రే చెరువుల పరిరక్షణ నిబంధనలకు విరుద్ధంగా యాక్ట్ 1905ని ఉల్లంఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా కొంత మంది అక్రమార్కులు చెరువులను చరబదుతున్నారని సుమారు ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలకు పైచిలుకు విలువ చేసే మట్టిని తరలించారు అని దీని ద్వారా చెరువులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని కాటారం పరిధిలోని పోతుల వాయి శివారులోని నల్లగుంట, విలాసాగర్, శంకరాంపల్లి,దేవరంపల్లి,పరికిపల్లి చెరువులలో ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తక్షణమే మట్టిని దోపిడీ చేస్తున్న అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశాడు.

# కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం..!!

◆ ఐక్యతతో విజయం సాధిద్దాం ◆ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ◆ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి





**పాలకుర్తి నవభూమి మే 20 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొని,రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ స్థాయి సంస్థాగత సన్నాహక సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలమైన చరిత్ర కలిగిన పార్టీ.గతంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.రాబోయే ఎన్నికల్లో మన పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా, పనిచేయాలి.ఒకే కుటుంబంగా, ఒకే లక్ష్యంతో ముందుకెళ్లితే విజయం మన సొంతం అవుతుంది, అని అన్నారు.అంతేకాకుండా,పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామస్థాయిలో మండల స్థాయి వరకు కార్యకర్తలు పని చేయాలని వారు సూచించారు.ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా నిబద్ధతతో పనిచేయాలి.ప్రతి ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం వివరించాలి.ఎన్నికలు సమీపిస్తున్న వేళ మనం ఒక్కటిగా ఉంటే ఎవరూ మన గెలుపును ఆపలేరు,అని అన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి ప్రతి మండలంలో, ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలి.పార్టీ సూచించిన అభ్యర్థుల విజయమే మనకు లక్ష్యం. అందుకోసం ప్రతి కార్యకర్త తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి, అన్నారు.ప్రజల మద్దతు పొందేందుకు ఇంటింటా వెళ్లి ప్రచారం చేయాలి.కాంగ్రెస్ పార్టీ పాలనలో వచ్చిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలి.ఇది కేవలం ఎన్నికలు గెలవడానికే కాక,ప్రజలకు మళ్లీ విశ్వాసం కల్పించే సమయం, అని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బ్లాక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, కొడకండ్ల మాజి మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నూతన కో-ఆర్డినేటర్లు,మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంత రావు,మాజీ జెడ్పి కో ఆప్షన్ మహమ్మద్ మధార్,గుగ్గిళ్ల ఆదినారాయణ,మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్,గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కశిర బోయిన కృష్ణా మూర్తి, ఏలూరి యాకన్న,లోనే శ్రీనివాస్, పసులాది వెంకటేష్,తాజా మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్,మాచర్ల పుల్లయ్య,బొందుగుల కొండయ్య,ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది చిన్న యాకయ్య,తోడేటి చిన్న యాదయ్య, మారుజోడు సంతోష్,బొమ్మగాని భాస్కర్ గౌడ్,పసులాది లక్మయ్య, గోళ్ళూరి సురేష్,గడ్డం వరుణ్ బాబు,బొట్టు శ్రీధర్,శ్రీకాంత్, మంగ శోభన్ బాబు,అనిల్,మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ ప్రారంభం

**జూలూరుపాడు, మే 20 (నవభూమి ప్రతినిధి):**మండల కేంద్రంలో గల కస్తూరి బా గాంధీ విద్యాలయం నందు ఉపాధ్యాయుల ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్య క్రమాన్ని మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి బానోత్ జుంకీలాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని,విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించడానికి వృత్యంతర శిక్షణ కార్యక్రమాల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.100% విద్యార్థుల చేరికను నమోదు చేయడానికి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తూ బడిబాట కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆదేశించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి మండలం నుండి 74 మంది ఉపాధ్యాయులకు హాజరైనట్లు తెలిపారు.వివిధ అంశాలలో మండల రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి**



**మిర్యాలగూడ నవభూమి, మే 20:-** గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, పథకాన్ని రక్షించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్రం పిలుపుమేరకు మంగళవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అందులో భాగంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుందని చెప్పారు. దాని ఫలితంగా వ్యవసాయ కార్మికులకు, కూలీలకు ఉపాధి తగ్గుతుందన్నారు. ఈ పథకం కాపాడుకోవడం వల్ల గ్రామీణ పేదలకు ఎంతో ఉపాధి దొరుకుతుందని దీనికోసం బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద 365 రోజులు పని కల్పించాలని, రోజు కూలి కనీసం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంట్, మంచినీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కుటుంబంలో అందరికీ ఉపాధి పని కల్పించి ఆదుకోవాలన్నారు. పథకం నిర్వీర్యం కాకుండా బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రెట్లు పెంచాలన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఉపాధి హామీ కూలీలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటరెడ్డి, కందుకూరి రమేష్, శరాబురెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

# పట్టణ పారిశుద్ధ్యంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్ హెచ్చరిక**





**మిర్యాలగూడ నవభూమి మే 20:-** మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కాల్వల పూడికల తీత పనులను జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం రాత్రి పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పెద్ద ఎత్తున పెరిగిన మొక్కలను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఆదేశించారు. మురుగు కాలవల్లో చెత్తాచెదారం నిల్వ కాకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ పారిశుద్ధ్యం విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు. వారి వెంట మిర్యాలగూడ, దామరచర్ల తహసీల్దార్లు సంతోష్ కిరణ్, జవహర్ లాల్ ఉన్నారు.

# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు

**కాటారం,మే 20 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహానికి మంగళవారం రోజున హనుమాన్ స్వాములు అంతా కలిసి ఆలయ పూజారి రాంభట్ల కృష్ణ మోహన్ శర్మ ఆద్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి చందన, అభిషేకాలు చేసి రకరకాల పూల మాలలతో స్వామి వారిని అలంకరించారు.అనంతరం వేద పండితుల ఆద్వర్యంలో హనుమత్ హెూమం నిర్వహించారు.హనుమాన్ మాలధారణ స్వాములు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.అనంతరం ఆలయ పూజారులు హనుమాన్ స్వాములకు,భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు,హనుమాన్ స్వాములు,భక్తులు,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.







నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్ బుధవారం 21,మే,2025



# జిల్లా రైతు కూలీ సంఘం ముఖ్య నేతల సమావేశం

**భూపాలపల్లి మహాముత్తారం మే20 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైతుకూలీ సంఘం ముఖ్య నేతల సమావేశం కామ్రేడ్ మండల యుగేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతంగాన్ని నిర్వీర్యంచేసే విధానాలను అవలంబిస్తున్నారు. రైతులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చే నల్ల చట్టలను అమలు చేయబోతుందన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర ఈరోజు అందనిద్రాక్ష అయిందన్నారు. గతంలో రద్దు చేసిన వ్యవసాయక నల్ల చట్టలను మరో రూపంలో తీసుకు రావడానికి అనేక కుయుక్తులు పన్నుతున్నరన్నారు. ముఖ్యంగా దేశసంపదల తరలింపులో మానవహననం ఆపరేషన్ కాగర్ పేర కొనసాగుతుందని ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేకంగా మే 26న ములుగు జిల్లా కేంద్రంలో ఏఐకేఎంఎస్, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జరుగు ర్యాలీ నీ జయప్రదం చేయాలనీ రైతుకూలీ సంఘం పిలుపునిస్తుందన్నారు. రైతంగా సమస్యల పరిష్కారం కోసం రైతుకూలీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆడహక్ కమిటీ ఎన్నుకున్నట్టు తెలిపి నారు. రైతుకూలీ సంఘం జయశంకర భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా మండల యుగేందర్, కో కన్వీనర్ గా చందా నరేందర్ లను సభ్యులుగా ఆకుల సాగర్, ఓలపు రాజమల్లు, ఎం. రాజన్న, వెంకన్న, అంబరీష్ లను ఎన్నుకున్నట్టు తెలిపినారు.ఈ సమావేశంలో ఏఐఎఫ్ టు యు నాయకులు చంద్రగిరి శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్న వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్

### నిర్వాహకులను అభినందించిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు దర్మెందర్,వినిల్



**కాటారం,మే 20 నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ సేవా కార్యక్రమాల్లో గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు తమదైన ముద్ర వేసుకున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవా సంస్థ ఆద్వర్యంలో కాళేశ్వరం లో సరస్వతి నది పుష్కరాల సందర్భంగా పుణ్య స్థానాలకు వచ్చే భక్తులకు 12 రోజులు నిత్య అన్నదాన ప్రసాదాన్ని నాణ్యతతో కూడిన మంచి ఆహారం అంద జేస్తున్నారని కాళేశ్వరం ఫుడ్ ఇన్ స్పెక్టర్ లు దర్మేందర్,వినిల్ లు నిర్వాహకులను అభినందించారు.మంగళవారం రోజున కాళేశ్వరం క్షేత్రంలో అన్ని స్వచ్చంద సంస్థలు నిర్వహిస్తున్న అన్నదాన సత్రాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు అల్పాహారం,ఉచిత భోజనాన్ని అందిస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ భోజనశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆర్య వైశ్యుల సహకారంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నిర్వహిస్తున్న ఉచిత భోజనాన్ని నాణ్యతతో కూడిన ఆహార పదార్థాల తో రుచికరంగా అందిస్తున్నారని అన్నారు.అదే విధంగా ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఏక ధాటిగా అన్న ప్రసాద వితరణ చేస్తున్న ఏకైక సంస్థ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అని కొనియాడారు.ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధికారులు పవిత్రం శ్రీనివాస్,ముక్తా శ్రీనివాస్, రేనుకుంట్ల శ్రీనివాస్,కటుకం హరీష్,బాల సంతోష్, జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ లను అభినందించారు.

## ముగిసిన వేసవి శిక్షణాశిబిరం



**అశ్వారావుపేట టౌన్ మే 20 నవభూమి:** గత 15 రోజులుగా అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణాశిబిరం సోమవారంతో ముగిసింది. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మండల విద్యాధికారి పి ప్రసాదరావు మాట్లాడుతూ 15 రోజుల నుండి శిక్షణాశిబిరాన్ని చక్కగా నిర్వహించారని విద్యార్థులు అనేక అంశాలను తెలుసుకోవడంతో పాటు ఆటలు కూడా అడుకోవడం వారికి ఈ వేసవిలో ఆటవిడుపుగా ఉంటుందని అన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానంతో సహా షెడ్యూల్ ప్రకారం అన్ని అంశాలను నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. విద్యార్థులు ఈ శిబిరం ద్వారా ఏ మేరకు ఉపయోగం పొందారనేది వారితోనే చెప్పించారు. విద్యార్థులు ఈ శిబిరంలో తయారు చేసిన వివిధ కళాకృతులను, చిత్రకళను పరిశీలించారు. అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్, నర్సింహారావు, పి.ఇ.టి రాజు,సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

## ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్నెస్ తప్పనిసరి

### జిల్లా రవాణా అధికారి వెంకటరమణ




**కొత్తగూడెం మే 20 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా రవాణా కార్యాలయంలో మంగళవారం వివిధ స్కూల్ బస్సుల డ్రైవర్లకు బస్సు ఫిట్నెస్,రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వాహనం నడిపే ముందు ఫిట్నెస్ చెక్ చేసిన తర్వాతనే పిల్లలను బస్సులలో ఆహ్వానించాలని, ప్రతి వాహనానికి అటెండెంట్ ఉండాలని, ప్రతి నెల డ్రైవరు తమ ఆరోగ్యం పరీక్షలు చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, చట్ట ప్రకారం నడుచుకోవాలని, స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సు పాటించవలసిన నియమాల గురించి కరపత్రాలు విడుదల చేశారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభం



**ఎరుపాలెం,నవభూమి,మే 20 :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్ సర్వీస్ శిక్షణ తరగతులు ఎరుపాలెం కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యాశాఖ అధికారి మురళీమోహన్ రావు మంగళవారం ప్రారంభించారు.ఉదయం10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఐదు రోజులు పాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.మండలంలో అన్ని ప్రాథమిక,ప్రాథమికొన్నత పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.శిక్షణా తరగతులు రిసోర్స్ పర్సన్ గా నంద్రు వెంకటేశ్వరరావు,బి మదన్మోహన్ రెడ్డి,వి నాగరాజు,ఆర్ భరత్,ఎస్.కె కాజా మొహి ద్దిన్,ఎం సుధాకర్,సిహెచ్ నరసింహారావు, త్రివేణి విద్యాబోధనను సులభ పద్ధతుల లో విద్యార్థులకు ఎలా నేర్పించాలనే అంశంపై ఐదురోజులుపాటు ఉపాధ్యా యులకు ఇన్ సర్వీస్ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.77 మంది ఉపాధ్యాయులు శిక్షణ తరగతులకు హాజరయ్యారు.ఈ సంవత్సరం ప్రభుత్వం గవర్నమెంట్ పాఠ శాలను బలోపేతంచేసే దిశగా ప్రతి పాఠ శాలకు చెందిన ఉపాధ్యాయులు పాఠ శాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని విద్యాశాఖ అధికారి తెలిపారు.

### సింగరేణి భవిష్యత్తుకు

# యువతరం అధికారులు బాసటగా నిలవాలి

◆ మూడేళ్లలో అనుభవజ్ఞులైన అధికారులందరి పదవీ విరమణ ◆ సిఎండీ బలరామ్ దిశా నిర్దేశం

**కొత్తగూడెం మే 20 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థలో రానున్న మూడేళ్లలో అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులు పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో యువ సింగరేణి అధికారులు ఇప్పటి నుండే సంస్థ ఆర్థిక స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికలు, వ్యాపార విస్తరణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని, సంస్థ భవిష్యత్తుకు బాసటగా నిలవాలని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు.సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న ద్వితీయ, తృతీయ శ్రేణి అధికారులైన మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లతో ఆయన మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కర్తవ్య ప్రబోధం చేశారు. అన్ని ఏరియాల నుండి వివిధ విభాగాలకు చెందిన సుమారు 762 మంది ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఛైర్మన్ తో పాటు సంస్థ డైరెక్టర్లు వివిధ విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ప్రస్తుత బొగ్గు ధర దేశంలో ఏ ఇతర బొగ్గు కంపెనీల కన్నా చాలా ఎక్కువగా ఉందని, కనుక వినియోగదారులు తక్కువ ధరకు బొగ్గు లభించే వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చాలా ప్రమాదకరం కనుక కనీసం టన్నుకు వెయ్యి రూపాయలు తగ్గించే విధంగా సింగరేణి వ్యాప్తంగా ఉత్పాదకత పెంచాలని, ఉత్పత్తి వ్యయం తగ్గించాలని, ఇందుకు యువ అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాత గనులు కొన్ని మూతబడుతున్న నేపథ్యంలో, ఒడిశాలోని నైనీ బ్లాకు, కొత్తగూడెంలో వికేఓ సి, ఇల్లందులో జే కే ఓసి, బెల్లంపల్లిలో గోలేటి ఓసిల నుండి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నామని, తద్వారా 20 మిలియన్ టన్నుల అదనపు ఉత్పత్తి సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. కనుక ఈ ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల లక్ష్యాలు సాధించే అవకాశం ఉందన్నారు.అలాగే ఇతర రాష్ట్రాలలో కూడా బొగ్గు బ్లాకులు చేపట్టడానికి సింగరేణి సంస్థ ముమ్మరంగా ప్రయత్నిస్తోందన్నారు. కానీ రానున్న కాలంలో సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి పైనే ఆధారపడి మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. పర్యావరణ ఆంక్షలు, బొగ్గు నిల్వల తరుగుదల వల్ల మరో 20 ఏళ్లలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుందని, తద్వారా బొగ్గు ఉత్పత్తి కూడా తగ్గుతుందన్నారు. కనుక సింగరేణి సంస్థ కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా కీలక ఖనిజాల ఉత్పత్తిదారులకు సంపూర్ణ ప్రోత్సాహం ఇస్తున్నందువల్ల ఈ రంగంలో సింగరేణి మంచి అవకాశాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఇతర ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి కూడా సింగరేణి అడుగుపెడుతోందని, దీనికోసం మూడు ఏజెన్సీలను కూడా నియమించుకోవడం జరిగిందన్నారు. అవసరమైతే ఇతర కంపెనీలతో కలిసి జాయింట్ వెంచర్గా కూడా ఈ రంగాల్లో ముందుకు వెళ్తామన్నారు.




ఇప్పటికే సింగరేణి ఓవర్ బర్డెన్ నుంచి ఇసుక తయారీ యూనిట్లను ఏర్పాటు చేసిందని, అలాగే ఫ్లై యాష్ నుండి, కార్బన్ డయాక్సైడ్ నుండి ఇతర ఉత్పత్తులు సాధించడానికి రంగం సిద్ధమైందన్నారు. దీనికి ముందస్తుగా సింగరేణి ప్రాంతంలో జియో కెమికల్ లేబరేటరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వారు 20వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారని, దీనిలో సింగరేణి కనీసం నాలుగు నుంచి ఐదు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పూనుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పాదనను 800 మెగావాట్ల కొత్త ప్లాంట్ ఏర్పాటు ద్వారా 2000 మెగావాట్లకు పెంచుతున్నామని, ఒడిశాలో మరో 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తద్వారా రాష్ట్రంలో అత్యధిక థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి సంస్థగా సింగరేణి నిలవబోతుందన్నారు. సింగరేణి బహుముఖ విస్తరణ చర్యల పైన, ఆర్థిక స్థితిగతుల పైన భవిష్యత్తులో సింగరేణికి నాయకత్వం వహించనున్న నేటి యువ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలన్న ఉద్దేశంతోటే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ల ద్వారా వివిధ విషయాలను లోతుగా వివరించారు. ఆ తరువాత ఏరియాల నుండి యువ అధికారులు తమ సలహాలను, సూచనలను, సందేహాలను కూడా వ్యక్తం చేశారు. సింగరేణి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.కొత్తగూడెం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఛైర్మన్తో పాటు, డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు,జీఎం సి పి పి మనోహర్, కార్పోరేట్ జీఎం లు ఇంకా వివిధ విభాగాల అధికారులు, హైదరాబాద్ కార్యాలయం నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు,అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

◆ సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ నాయకులు గుర్రం విజయ్ కుమార్ ◆ ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు ప్రసాదన్న

**బూర్గంపాడు మే 20 నవభూమి:** ప్రజల పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించబడతాయని, హక్కులు సాధించుకోగలుగుతారని, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ నాయకులు గుర్రం విజయ్ కుమార్, ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు ప్రసాదన్న పిలుపునిచ్చారు. సారపాకలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా స్థాయి సదస్సు ముగించుకుని మంగళవారం తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగంపై ఆధారపడిన గ్రామీణ ప్రాంత ప్రజానీకం, రైతు కూలీలు, అడవి పై ఆధారపడిన ఆదివాసీ గిరిజనుల, కార్మికుల, ఇతర పీడిత వర్గ ప్రజలు తాము పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కులను, ప్రజలకు ఉపయోగపడే చట్టాలను కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం యదేచ్ఛగా ఉల్లంఘిస్తూ, మరోపక్క బడా కార్పొరేట్, సామ్రాజ్యవాద శక్తులకు దేశాన్ని దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. నిన్న జరిగిన తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా స్థాయి సదస్సు తీర్మానాలను, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య ఈ సందర్భంగా ప్రకటించారు. తెలంగాణ రైతు కులీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సదస్సు తీర్మానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.1) గోదావరి ముంపు బాధితులకు శాశ్వత ప్రాతిపదికన మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్ల పట్టాలు ఇచ్చి అక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అదేవిధంగా ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న నాగినేని ప్రోలు రెవెన్యూ 437/1 సర్వేనెంబర్ భూమిని కేటాయించి గుర్తిస్తాం లేని పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, హైకోర్టు తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.2)1/70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, 5, 6 షెడ్యూల్ చట్టాలన్నీ ఆదివాసులైన పోడు సాగుదారులకు భూమి హక్కును సాగు హక్కును నివాస హక్కులను కలిగించుతున్నాయి భద్రతను ఇస్తున్నాయి ఈ చట్టాలన్నింటిని పాలకులు అమలు చేయకుండా నిర్వీర్యపరిచే చర్యలకు పూనుకుంటున్నాయి అన్ని చట్టాలను యధాతథంగా అమలు చేయాలి.3) ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలకు,



తప్పుడు చర్యలకు, అవినీతికి అవకాశం ఇవ్వకుండా ఖాస్తులో ఉన్న భూములకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వ బెనిఫిట్స్ అన్నిటిని అమలు చేయాలి.4) సీతారామ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రాంతాల రైతులకు సాగునీరు అందించడం లేదు. పాలకుల పక్షపాత వైఖరిని వదిలించుకుని, కాలువల మొదటి నుండి సాగునీరు అందించడానికి తగిన ఏర్పాటు చేయాలని.5) సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్వాసితులతో పాటు బి టి పి ఎస్ రైల్వే లైన్ కింద, సింగరేణి భూసేకరణలో భూములు కోల్పోతున్న తిర్లాపురం, విజయనగరం, రామానుజవరం, సాంబాయిగూడెం, సమ్మక్కపేట చిక్కుడు గుంట మొదలగు గ్రామాలలోని రైతు కూలీల నిర్వాసితులందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం తగిన నష్టపరిహారం నివాసాల కొరకు సాగుదారులకు భూమి జీవనాధారం కొరకు ఆందోళనలు చేస్తున్నారు. వీరి సమస్యలు పట్టించుకోని పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర పాలకులదేనని డిమాండ్ చేస్తున్నాం.సదస్సు తీర్మానాలను, రైతు కూలీ సంఘం ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని కెమిడి ఉప్పలయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యు, న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, తెలంగాణ రైతుకూరి సంఘం రాష్ట్ర నాయకులు ఈర్ల పైడి, బొర్ర ఆనంద్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బండ్ల వెంకటేశ్వర్లు, కుంజ వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, తోలెం మమత, ఊకే సుశీల, సో ఉంది గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేత



**రుద్రంపూర్ మే 20 నవభూమి:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ మరియు మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు మంగళవారం కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మన సంస్థ సిఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో అత్యధికంగా 19 మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న కాలంలో వారి విద్యార్హత కు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు మొత్తంగా కొత్తగూడెం ఏరియాలో 669 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలని, అలాగే సింగరేణిలో ఉద్యోగం లభించడం అదృష్టంగా భావించాలని వారికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, ఈ మధ్యకాలంలో అత్యధికంగా నూతనంగా ఉద్యోగాలలో చేరిన బదిలీ వర్కర్స్ ఎక్కువమంది గైర్హాజరు అవుతున్నారని, ఉద్యోగాల పట్ల శ్రద్ధ కలిగి గైర్హాజరు చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, డిజిఎం పర్సనల్ బి. శివ కేశవ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది మరియు ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## బాల సదన్ చైల్డ్రన్స్ హొంను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్



**జనగామ నవభూమి ప్రతినిధి :** జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధానన్యాయమూర్తి బి ప్రతిమ ఆదేశాను సారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్ మంగళవారం బాల సదన్ చిల్డ్రన్స్ హోమ్ ఫర్ గర్ల్స్ జనగామను సందర్శించారు. జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ వారు రూపొందించిన చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం 2024 ఎల్ఎస్యుసిని చట్టముపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. పిల్లలకు ఎప్పుడు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ స్నేహ భావంతో ఉంటుందన్నారు ఆనందం, కష్టం ,బాధలు వచ్చినా ఫ్రెండ్స్ కు ఎలా చెప్పు కుంటారో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థకు కూడా ఒక ఫ్రెండ్ చెప్పుకోవచ్చని అన్నారు. .అలాగే పిల్లల వసతులు ఎలా ఉన్నాయని. భోజనము,టిఫిన్ స్నాక్స్ ల గురించి అడిగి తెలుసుకున్నారు.బాలికలు ఎల్లప్పుడూ కష్టపడి చదవాలనీ చదువుతోపాటు బాగా ఆటలు ఆడాలన్నారు.ఆటల్లో రాణించిన వారు చాలా గొప్ప వాళ్ళు అయ్యారని తెలిపారు అలాగేపిల్లలకు స్కూల్ సెలవుల్లో మంచి విజ్ఞానాన్ని కలిగించే చిత్రాలను చూపించండన్నారు పిల్లలు పాస్ అయినా మెమోలను చూసి పిల్లలకు హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ తో పాటు బాలా సదన్ హోమ్ ఫర్ చిల్డ్రన్స్ సూపరిండే%శీ%ట్ పాల్గొన్నారు.

## ఎంఆర్సీఆర్ స్మారక గ్రంథాలయ అభివృద్ధికి, విస్తరణకు కృషి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి మే 20:-**మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపులోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందించడమే కాక దానిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు నిర్విరామంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం గ్రంథాలయ ఉద్యోగి లక్ష్మీనరసింహారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పనిచేస్తున్న లక్ష్మీ నరసింహ రెడ్డి నిబందతో పని చేసేవాడని అనేకమంది నిరుద్యోగులకు సలహాలు సూచనతో పాటు వారికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చక్కటి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పదవీ విరమణ అనంతరం అదే స్ఫూర్తితో లక్ష్మీనరసింహారెడ్డి నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి భవిష్యత్తుకు చక్కటి మార్గాన్ని చూపాలని కోరారు. అనంతరం గ్రంథాలయం కమిటీ మాజీ చైర్మన్ పైడిమర్రి నరసింహారావు, డాక్టర్ జె.రాజుల సహకారంతో గ్రంథాలయ భవనంలో మూడో అంతస్తు నిర్మాణం కోసం త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి, లయన్స్ క్లబ్ సభ్యులు మురహరి, భాగ్యలక్ష్మి, బిఎంనాయుడు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటిన దయన్న ప్రియ శిష్యులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్..!!

**పాలకుర్తి నవభూమి మే 20 :**జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని ధర్మాపూరం గ్రామానికి చెందిన, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తలూరి నాగరాజు,రవిల మేనకోడలు శ్రీజ వివాహానికి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబబ్బూరి శ్రీకాంత్ గౌడ్అండగా, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, కార్యదర్శి చింత రవి ఆధ్వర్యంలో మంగళవారం పుస్తె మట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన దేవరాజు, తాళ్లపల్లి రామకృష్ణ,దౌపాటి అనిల్, దౌపాటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

